## క్లుప్తంగా

### నేడు గంగమ్మతల్లి ఆలయ హుండీ లెక్కింపు

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొత్తపేట గంగమ్మతల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించనున్నట్లు ఆలయ చైర్మన్ బీపీ విశ్వనాథ్‌రెడ్డి, ఆలయ ఈఓ సురేష్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం తమ కార్యాలయంలో మాట్లాడుతూ హుండీ లెక్కింపునకు పాలక మండలి సభ్యులు, ధర్మకర్తలు, భక్తులు హాజరు కావాలన్నారు.

### అధ్యాపకులకు శిక్షణ



మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ రమణారెడ్డి

పులివెందుల రూరల్ : పులివెందుల జేఎన్‌టీయూ కళాశాలలో సోమవారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆసక్తి, ఉత్సాహంతో నేర్చుకునే విధంగా బోధించాలన్నారు. హెచ్‌ఓడీ సరిత మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి విద్యాపరంగా పరిశోధనలు చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాధాకృష్ణ, వీరారెడ్డి, రామాంజనేయరెడ్డి, మురళి, లక్ష్మీనారాయణ, బ్రహ్మానందరెడ్డి, నాగేశుడు, మహేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల వద్దకే పాలన



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

కొండాపురం: వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యనమలచింతల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని సక్రమంగా అమలు చేసిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతరాజారెడ్డి, పెద్దిరెడ్డి, వేముడు, బాబురెడ్డి, సూర్యనారాయణరెడ్డి, చవ్వా రామిరెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

అలాగే మండల పరిధిలోని యనమలచింతల గ్రామంలో నూతన ఆర్వో ప్లాంట్‌ను జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు.

### నాటు సారా బట్టీ ధ్వంసం



నాటు సారా బట్టీని ధ్వంసం చేస్తున్న ఎస్‌ఐ తిరుపాల్ నాయక్, తదితరులు

వేంపల్లె : వేంపల్లె మండలం నేలవరం తాండాలో నాటు సారా బట్టీని ధ్వంసం చేసినట్లు ఎస్‌ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. 5లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడంతో పాటు నేలవరం తాండా గ్రామానికి చెందిన కంభం శ్రీనివాసరెడ్డిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

### చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలి



ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

జమ్మలమడుగు : బస్సు ప్రమాదంలో మరణించిన నాలుగు సంవత్సరాల సఫినా కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆర్‌ఎస్‌వైఎఫ్, ఆర్‌డీఎస్‌యు, పీడీఎస్‌ఓ, పీడీఎస్, నాయకులు ఆర్డీఓ జి.శ్రీనివాసులును కలిసి వినతి పత్రం సమర్పించారు. నివాసాలు ఉండే ప్రాంతంలో పాఠశాలలు ఉన్నా అధికారులు స్కూల్ జోన్ బోర్డులు పెట్టకపోవడం దారుణం అన్నారు. విశ్వజ్యోతి పాఠశాల స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపటంతోనే విద్యార్థిని మృతి చెందిందని ఆర్డీఓకు వివరించారు. ప్రైవేట్‌స్కూల్ యాజమాన్యం నుంచి విద్యార్థి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వినయ్, నాగేంద్రబాబు, ఓబులేసు, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓంసాయి.. శ్రీసాయి.. జయ జయ సాయి



పులివెందుల టౌన్ : షిర్డి సాయిబాబా



సింహాద్రిపురంలో..




వీరపునాయునిపల్లె : పాయసంపల్లెలో..



ముద్దనూరులో..



చెన్నూరులో..



ఎర్రగుంట్ల : చిలంకూరు గ్రామంలో..

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణం పార్నపల్లె రోడ్డులో వెలసిన శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున బాబావారి అభిషేకం, కాకడ హారతితో ప్రత్యేక పూజలు, అలంకారాలు జరిగాయి. సాయంత్రం ఆలయ ధర్మకర్త శ్రీరాం ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీరాం దంపతులు బాబా ఉత్సవమూర్తిని ప్రత్యేక వాహనంలో ఉంచి తాళాల భజనలతో గ్రామోత్సవం కన్నుల పండువగా చేపట్టారు.

**ఘనంగా స్వామివారి పల్లకీ ఉత్సవం**

షిర్డిసాయిబాబా ఆలయంలో ఉదయం 10గంటలకు బాబా పల్లకీ సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఓం సాయి.. శ్రీసాయి.. జయ జయ సాయి నామ సంకీర్తన మార్మోగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, డాక్టర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఆలయంలో ఆ వార్డు కౌన్సిలర్ గుల్జార్, పార్నపల్లె కిషోర్, వైఎస్సార్ సీపీ నాయకులు మస్తాన్‌వలీ, చంద్రమౌళి, మహిళా కౌన్సిలర్లతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పట్టణంలోని మిట్టమల్లేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉన్న షిర్డిసాయిబాబా ఆలయం,సాయికృప లేఅవుట్‌లో ఉన్న సాయిబాబా ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**రూ.2.20 లక్షల సింహాసనం బహూకరణ**

మిట్టమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద ఉన్న షిర్డిసాయిబాబా ఆలయానికి శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ రూ.2.20 లక్షలు విలువ చేసే బంగారు వర్ణం సింహాసనం, మకరతోరణాన్ని బహూకరించారు.

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురం, బలపనూరు, కసనూరు సాయిబాబా ఆలయాలు, గురిజాల అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం గురు పౌర్ణమిని పురస్కరించుకుని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద సామూహిక సాయి సత్య వ్రతాలు జరిపారు. సాయంత్రం సాయిబాబా గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. రాత్రి అఖండ సాయి నామసంకీర్తన జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబాను దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కమలాపురం : పట్టణ పరిధిలోని కుప్పారువారిపల్లెలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయిబాబా విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. సమీప ప్రాంతాల ప్రజలు ఆలయానికి చేరుకుని సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి, తీర్థ ప్రసాదాలు, మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. సాయంత్రం సాయిబాబా విగ్రహానికి పల్లకి సేవ నిర్వహించారు.ప్రత్యేక వాహనంలో సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని అలంకరించి ఊరేగించారు.

వీరపునాయునిపల్లె : మండలంలోని పాయసంపల్లె, గంగిరెడ్డిపల్లె, పోచంరెడ్డిపల్లె, వేంపల్లె, యర్రగుంట్ల ప్రధాన రహదారిలో యస్ పాలగిరి క్రాస్ వద్ద వెలసిన సాయిబాబా ఆలయం, సంగాలపల్లె గ్రామంలోని శ్రీ శివక్రిష్ణ గోశాలలో సోమవారం భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ**

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు పట్టణం ముద్దనూరు రహదారి, కోవెలకుంట్ల రహదారిలో ఉన్న సద్గురు సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి, సతీమణి ఇందిర కోవెలకుంట్ల రహదారిలో ఉన్న సాయిబాబాను దర్శించుకుని ప్రత్యే పూజలు చేశారు. అనంతరం సాయంత్రం గ్రామోత్సవం జరిపారు.

ముద్దనూరు : ముద్దనూరులోని సాయిబాబా ఆలయంలో ఉదయం అభిషేకం, సామూహిక వ్రతం నిర్వహించారు. ఆలయంలోని బాబా విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.

చెన్నూరు : చెన్నూరు మండలంలోని పలు సాయిబాబా ఆలయాలతో పాటు ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయాలు, చౌడేశ్వరి ఆలయం, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

వేంపల్లె : స్థానిక కడప రోడ్డులోని షిర్డి సాయిబాబా ఆలయంలో అర్చకులు శంకరమంచి ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం చేశారు. అంతేకాక షిర్డిసాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. సాయిసేవా ప్రతినిధులు సాయినాథ్, సత్యనారాయణ, శివయ్య, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : ముద్దనూరు రహదారిలో ఉన్న జ్ఞాన సాయిబాబా ఆలయం భక్తులతో కళకళలాడింది. భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, తాతిరెడ్డి తులసి దంపతుల ఆధ్వర్యంలో ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం జరిపారు. అలాగే మండల పరిధిలోని కన్యతీర్థంలో బాల త్రిపుర సుందరిదేవి శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

లింగాల : మండలంలోని బోనాల, పెద్దకుడాల, పార్నపల్లె గ్రామాల్లోని శ్రీషిర్డిసాయిబాబా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని కాశిరెడ్డి నాయన ఆలయాల్లోనూ భక్తులు అర్చనలు, అభిషేకాలు జరిపారు.

వేముల : మండలంలోని భూమయ్యగారిపల్లె గ్రామంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నేతలు వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, జెడ్పీటీసీ కోగటం వెంకటబయపురెడ్డి, పీసీబీ రాష్ట్ర డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వల్లూరు : మండల కేంద్రమైన వల్లూరులో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారు జామున శ్రీ సాయినాథునికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ధూప హారతి అనంతరం స్వామివారికి పల్లకి సేవను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి నైవేద్యాలను సమర్పించారు.

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణం మహేశ్వరనగర్ కాలనీ, కడప రోడ్డులోని తిప్పలూరు గ్రామ సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయంలో, చిలంకూరు గ్రామంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



జమ్మలమడుగు రూరల్ : సాయిబాబాను దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి దంపతులు



పులివెందుల టౌన్ : సాయిబాబా పల్లకీ ఉత్సవంలో మహిళలు



పులివెందుల టౌన్ : సాయిబాబాను దర్శించుకుంటున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి

# భక్తి శ్రద్ధలతో పుష్పగిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు



శ్రీ చెన్న కేశవ స్వామిని దర్శించుకుంటున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నపూర్ణ, కుటుంబ సభ్యులు

వల్లూరు : పుష్పగిరి పుణ్య క్షేత్రంలో గురు పూర్ణిమను పురస్కరించుకుని సోమవారం గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పలు గ్రామాల నుంచి ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్రవాహనాల్లో తరలి వచ్చిన భక్తులు పుష్పగిరి కొండకు కొబ్బరి కాయలు కొట్టి భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ, శ్రీ సంతాన మల్లేశ్వర స్వాములను దర్శించుకుని పూజలు చేశారు. పెన్నా నదిలో స్నానాలు ఆచరించారు. కొందరు దాతలు భక్తులకు అల్పాహారం, మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

**సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

వల్లూరు: ప్రముఖ పుణ్య క్షేత్రమైన పుష్పగిరిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నపూర్ణ కుటుంబ సమేతంగా సోమవారం సందర్శించారు. మొదట పుష్పగిరి కొండపైన గల శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి ఆలయాన్ని సందర్శించారు. శ్రీ చెన్నకేశవ స్వామి, లక్ష్మీ దేవి, సంతాన మల్లేశ్వర స్వామి ఆలయాల్లో స్వామి వార్లను, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ శిల్ప సంపదను, పెన్నా నదిని పరిశీలించారు. అలాగే పుష్పగిరి గ్రామంలోని శ్రీ కామాక్షీ వైద్య నాథేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. కామాక్షీ అమ్మవారిని, శ్రీ వైద్యనాథ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందచేశారు.

## 3684 మంది రైతులకు పంటల బీమా మంజూరు

పెండ్లిమర్రి: 2022 ఖరీఫ్ పంటలకు సంబంధించి చీనీ, పత్తి, ఉల్లి, కంది, వేరుశనగ పంటలకు మండలంలో 3684 మంది రైతులకు రూ.9.33 కోట్లు పంటల బీమా మంజూరైందని వ్యవసాయాధికారి బ్లెస్సీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈకేవైసీ, ఈ–క్రాప్ చేసుకున్న రైతుల జాబితా ఆయా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించామన్నారు. చీనీ పంటకు రూ.9,600, ఉల్లికి రూ.10,180, పత్తికి రూ.13,328, వేరుశనగకు రూ.1000, కందికి రూ.800లు ఎకరాకు చొప్పన బీమా మంజూరైందన్నారు.

## కమలాపురం ఎంఈఓగా టి.బేబి



కమలాపురం : కమలాపురం మండల విద్యాశాఖాధికారిగా టి. బేబి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పులివెందుల మెయిన్ హైస్కూల్ హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న బేబి పదోన్నతిపై కమలాపురం ఎంఈఓగా వచ్చారు. గత కొన్నేళ్లుగా వీఎన్ పల్లె ఎంఈఓ జాఫర్ సాదిక్ కమలాపురం ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించేవారు. ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన టి.బేబి మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అన్ని పాఠశాలల్లో 100 శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులందరితో కలసి పని చేస్తామని ఆమె వివరించారు.

**చెన్నూరు ఎంఈఓగా గంగిరెడ్డి**



ఎంఈఓ గంగిరెడ్డిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

చెన్నూరు : చెన్నూరు మండల విద్యాశాఖ అధికారిగా గంగిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు లెసన్ ప్లానింగ్ టీచింగ్ డైరీని రాయాలని, అలాగే పాఠశాలల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి–2 సునీత మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు వివరాలను ఇన్ఫోలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన గంగిరెడ్డిని ఉపాధ్యాయులు సన్మానించారు.

## చీనీచెట్లలో తక్కువ తేమ శాతం ఉండాలి



ఎండిన చీనీ చెట్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు శ్రీనివాసరెడ్డి, నాగరాజు

సింహాద్రిపురం : చీనీ చెట్లను కాపాడుకునేందుకు చీనీ తోటలలో తక్కువ తేమశాతం ఉండేలా చూసుకోవాలని శాస్త్రవేత్తలు శ్రీనివాసరెడ్డి, నాగరాజు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బలపనూరు, అంకాలమ్మగూడూరు, నిడివెల్ల, గురిజాల, బిదినంచర్ల గ్రామాల్లో చీనీ తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ చీనీచెట్లలో పొలుసు పురుగు నివారణకు తక్కువ తేమశాతం ఉండేలా చూసుకోవాలన్నారు. రోజుకు ఒక చెట్టుకు 60లీటర్ల నీటిని మాత్రమే అందించాలన్నారు. తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో చీనీ చెట్లు చనిపోకుండా ఉండాలంటే జీవ నియంత్రణ ద్వారా లభించే ట్రికోడెర్మా, పీసుడోమోనస్ అనే జీవ శిలీంద్రనాశినిని మూడు నెలలకొకసారి చీనీ చెట్ల పాదులలో వేసుకోవాలన్నారు. ఈ ప్రాంత రైతులు ఎక్కువగా సింథటిక్ పైరిత్రాయిడ్ మందులు వాడటంవల్ల పొలుసు పురుగు, ఎగిరే పేను ఉధృతి ఎక్కువగా ఉందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి మైఖేల్ రాజీవ్ వివరించారు. వైఎస్సార్ విశ్వవిద్యాలయ సలహా మండలి సభ్యుడు కసనూరు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం తరపున సబ్సిడీతో జీవ నియంత్రణ ఎరువులు అందించేలా ఎంపీ దృష్టికి తీసుకెళతానని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఓ మల్లేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, అరవిందనాథరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో సదస్సును విజయవంతం చేయాలి

కడప ఎడ్యుకేషన్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) చేపట్టిన పోరాట కార్యక్రమంలో భాగంగా 9వ తేదీ కడప యూటీఎఫ్ భవన్‌లో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయ్‌కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం కడపలోని సీఎస్‌ఐ స్కూల్ ఆవరణలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో సన్నాహక సభ నిర్వహించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ సదస్సుకు ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ సక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర సెక్రటరీ జనరల్ చెన్నుపాటి మంజులతోపాటు పలు ఉపాధ్యాయ సంఘ నేతలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్‌బాబు, గురుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు వంద శాతం పథకాలు

- జగనన్న సురక్ష పేదలకు వరం
- ప్రజల సమస్యలన్నీ పరిష్కారం
- డుమ్మా కొట్టిన అధికారులపై ఆగ్రహం
- జమ్మలమడుగు ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి



లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి

ఎర్రగుంట్ల : అర్హులకు వంద శాతం పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 2వ వార్డు సచివాలయ పరిధిలోని వినాయకనగర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగనన్న ప్రభుత్వం వచ్చిన వెంటనే అవినీతి, సిఫారసులకు తావులేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లోనే డబ్బు వేస్తున్నారన్నారు. జగనన్న సురక్ష ద్వారా అర్హులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. అర్హత ఉండి సాంకేతిక, ఇతర కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందని వారికి జగనన్న సురక్ష ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ఇది పేదలకు ఒక వరం లాంటిదన్నారు.

**అధికారులపై ఆగ్రహం**

జగనన్న సురక్ష కార్యక్రమానికి డుమ్మ కొట్టిన అధికారులపై ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడంపై ఆయన మండిపడ్డారు. హాజరు కాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వీటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. తర్వాత లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రకళ, కమిషనర్ పి.జగన్నాథ్, కౌన్సిలర్ భాస్కర్, కో–ఆప్షన్ సభ్యుడు డి.సూర్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు డేవిడ్, మేనేజర్ పుల్లయ్య, ఆర్‌ఓ గంగిరెడ్డి, 2వ వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**జగనన్న సురక్షతోనే సమస్యలు పరిష్కారం**

జమ్మలమడుగు : జగనన్న సురక్ష ద్వారా లబ్ధిదారుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని రామిరెడ్డిపల్లె హదారిలో ఉన్న సచివాలయంలో జగనన్న సురక్ష ద్వారా లబ్ధిదారులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ కె. లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముంగదొడ్డి సింగరయ్య, కౌన్సిలర్ గోపిరెడ్డి లక్ష్మీదేవిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ గృహ సారథుల మున్సిపల్ వార్డుల కన్వీనర్ వేణుగోపాల్ యాదవ్, గోపిరెడ్డి కొండారెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ గురివిరెడ్డి, రామమోహన్‌రెడ్డి, సచివాలయ అడ్మిన్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి**

పులివెందుల టౌన్ : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల వార్డు సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై 318 కుల, ఆదాయ, వివాహ, జనన ధ్రువీకరణ పత్రాల సర్టిఫికెట్లను ఉచితంగా ప్రజలకు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు గంగాదేవి, పద్మావతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి



ప్రజలకు సర్టిఫికెట్‌ను అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్

**జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి**

సింహాద్రిపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషలాఫీసర్ నాగలింగాచారి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బలపనూరు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సచివాలయానికి సంబంధించి 63 రకాల సర్టిఫికెట్లను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెలుగోటి చంద్రశేఖరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ కృష్ణమూర్తి, డీటీ కృష్ణమూర్తి, ఆర్‌ఐ షేక్‌షా, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

**జగనన్న సురక్ష కార్యక్రమ సర్వే**

లింగాల : మండల కేంద్రమైన లింగాల గ్రామ సచివాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమ సర్వే నిర్వహించారు. ఈ సర్వేని ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మీనారాయణలు తనిఖీ చేశారు.

**సర్టిఫికెట్ల పంపిణీ**

చక్రాయపేట : మండల పరిధిలోని మహదేవపల్లె గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు జెడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణలు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, ఈఓపీఆర్డీ గంగులయ్య, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.